# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 130 పేజీలు - 6 శుక్రవారం 04 ఏప్రిల్ 2025


## పీపీఎఫ్ ఖాతాల సవరణకు ఫీజు చెల్లించక్కర్లేదు: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 03:** పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) ఖాతాల అప్‌డేట్‌కు, అదనంగా నామినీలను చేర్చడానికి ఎలాంటి ఫీజు వసూలు చేయబోమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ఎక్స్‌లో వెల్లడించారు. అప్‌డేషన్, నామినీల చేర్పునకు ఆర్థిక సంస్థలు కొంత ఫీజు వసూలు చేస్తాయని ఇటీవల ప్రకటించామన్నారు. అయితే అలాంటి చార్జీలను రద్దు చేస్తూ బుధవారం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్టు ఆమె వివరించారు. అలాగే ఇటీవల ఆమోదించిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 ప్రకారం డిపాజిట్‌దారుల డబ్బు, సేఫ్ కస్టడీ, సేఫ్ లాకర్‌ల్లో ఉంచిన వస్తువులకు నామినీలుగా నలుగురు వరకు అనుమతి ఇస్తామని తెలిపారు.



## ఆ భూములపై సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: భట్టి

### కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులను వెంటనే ఆపేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని ఆయన అన్నారు. కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామని తెలిపారు. కోర్టులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని చెప్పారు. ఈ భూముల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరించొద్దని పోలీసులను ఆదేశించినట్లు భట్టి వివరించారు. కాగా, హెచ్ సియుకు సంబంధించిన భూములను స్వాధీనం చేసుకుని చదును చేసుకుందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఆ భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారి చేస్తూ.. సిఎస్ ను ప్రతివాదిగా చేర్చింది. తమ ప్రశ్నలకు సిఎస్ సమాధానం చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది.

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 03:** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై వివరాలు 2లో

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు



కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ వివరాలు 2లో



## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించలేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై వివరాలు 2లో



## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### - విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. వివరాలు 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- ముగిసిన ఇరుపక్షాల వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్3:** తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమై నదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్వీని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. వివరాలు 2లో

## రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట వివరాలు 2లో

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంత మంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంత మంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ వివరాలు 2లో

# కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

**• రైల్‌రోకో కేసు కొట్టివేత**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్‌రంగనాథ్‌అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

# 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే

**- సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి:**

**మాజీమంత్రి హరీష్ రావు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.



# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోదీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్సిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానిం చారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమ ంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు.మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

**• హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్3:** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపిం చగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలం గాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడు తున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభు త్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్‌ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## బొమ్మకల్ గ్రామంలో ఉచిత సన్నబియ్యం పంపిణి

**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 3:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పంపిణీ ముఖ్యఅతిథిగా జాటోత్ నెహ్రూ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిస్ హరికృష్ణ గౌడ్ డీలర్ రమేష్ రేషన్ షాప్ బొమ్మకల్ గ్రామంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి బొమ్మకల్ గ్రామ ఎంపీటీసీ క్లస్టర్ సమన్వయకర్త దాసరి శ్రీనివాస్ పొడిశెట్టి సైదులు బానోతు వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు కోడగంటి యాకయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంకిరిపల్లి రవీందర్ రెడ్డి బొమ్మకల్ గ్రామ మహిళా అధ్యక్షురాలు మడిపెద్ది మల్లమ్మ కేతిరెడ్డి రవిచంద్ర రెడ్డి బీసు పెద్ద సోమయ్య ఎర్రసాని శ్రీను బానోత్ శంకర్ గోపాల్ మోతీరామ్ జగ్గు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పనికర రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,పరికర గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు యాకయ్య,కోల లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,గర్నపల్లి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేసిన ఎస్సై మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఎస్సై మహేందర్ కు ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఎస్ఐ మహేందర్ 14 సెల్ ఫోన్లు సుమారు రెండు లక్షల 50 వేల విలువగల వాటిని ట్రేస్ చేసి పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేయడం జరిగింది. వరంగల్ సిపి, ఈస్ట్ జోన్ డిసిపి ఆదేశాల మేరకు సెల్ ఫోన్లు బాధితులకు అందజేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి, పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు. సెల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన విపిసి మంజుల, పి సి నరేష్ లను ఎస్ఐ మహేందర్ అభినందించారు.

## మండల పరిధిలోని రైతు సోదరులకు గమనిక



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పలు గ్రామాల రైతులకు తెలియజేయునది ఏమనగా వ్యవసాయ రైతులకు రాత్రి మరియు రాబోవు రెండు రోజులు వర్ష సూచన మన జిల్లాకు మరియు మండలానికి ఉన్నందున రైతు సోదరులు ఇట్టి విషయాన్ని గమనించి అప్రమత్తమై...కోసిన మొక్కజొన్న, ఎండుమిర్చి పంట ఉత్పత్తులను...వెంటనే, ఇట్టి పంట ఉత్పత్తులను. ఇళ్లల్లో జాగ్రత్తగా, తడవకుండా భద్రపరచుకోగలరు. ఒకవేళ కల్లాలలో ఉన్నచో. వాటిని పకడ్బందీగా, జాగ్రత్తగా, టార్పాలిన్లతో తగువిధంగా..భద్రపరచుకోగలరని విజ్ఞప్తి. ఏ. నాగరాజు మండల వ్యవసాయ అధికారి.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలి

**● సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి ● సి.పి.ఎం.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 3:** హైదరాబాదు సెంట్రల్యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకులమీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ప్రకటన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని, కొత్త సీసాలో పాత సారాయి అన్న మాదిరిగా ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని ఆయన అన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని, అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని ,



ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని,400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థులమీదకేసులుఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు,లేకపోతే వామపక్షాల మద్దతు తో అధికారంలోకి తీసుకువచ్చిన మీ ప్రభుత్వాన్ని అదే వామపక్షాల ఐక్యతతో కూల్చివేస్తామని హెచ్చరించారు.

# అభిమాన నాయకుడు దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్న...

**● చిన్నకోర్పోల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి**

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 3:** వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర తొలి సార్వత్రిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి తొలిస్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందిన, గౌరవనీయులు ప్రస్తుతం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మంత్రిగా అవకాశం కల్పించాలని,నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి, కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర తొలి స్వాతంత్ర ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన దొంతి మాధవరెడ్డి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక నర్సంపేట కి తొలి ఎమ్మెల్యేగా 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి గత 50 ఏళ్లుగా నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవలేదు. మన అందరికీ తెలుసు కానీ కాంగ్రెస్ పార్టీని 40 ఏళ్లుగా ఒకే పార్టీని నమ్మిన వ్యక్తిగా వరంగల్ జిల్లాలోని నికార్స్ అంటే మాధవరెడ్డి మాధవరెడ్డి అంటే నికార్సైన నాయకుడని పేరుపొందిన వ్యక్తిగా వరంగల్ జిల్లా ప్రజలకు అందరికీ తెలిసిన విషయం.వరంగల్ జిల్లా ప్రజలకి ప్రజా ప్రతినిధులకి దొంతి మాధవ రెడ్డి అత్యంత సన్నిహితుడుగా ఉంటారని మనందరికీ తెలుసు అలాగే 2014లో స్వతంత్ర ఎమ్మెల్యే గెలిచి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా మంత్రి పదవి ఇస్తా అన్న కూడా టిఆర్ఎస్ పార్టీకి వెళ్లలేదు. అదే టికెట్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వకున్నా కూడా గెలిచి మళ్ళీ కాంగ్రెస్లో చేరిన గొప్ప నాయకుడిగా,పేరు సంపాదించుకున్న వ్యక్తి 50 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీకి జెండా ఎగరలేదు, నర్సంపేట గడ్డమీద 2023-24 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి విజయం సాధించిన వ్యక్తిగా చరిత్ర తిరగరాసిన వ్యక్తిగా మాధవ రెడ్డి కి పేరు ఉంది. రాజకీయాల అంటే ఇలా ఉండాలని ధర్మ మార్గాలు పాటించే వ్యక్తిగా మాధవ రెడ్డి విధివిధానాలు ఉంటాయని ఆయన నిజాయితీ నిబద్ధత జిల్లా ప్రజల మనసులు ఆకర్షించాయిఅన్ని రాజకీయ పార్టీల నాయకులు దొంతి మాధవరెడ్డి అంటేనే సలాం కొట్టే



తీరుగా ఆయన వ్యక్తిత్వం విధివిధానం నిబద్ధత, నిజాయితీ,ఆప్యాయత రాజకీయాలకు అతీతంగా, మాధవరెడ్డి కి గౌరవం ఉందిగతంలో కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేటలో మాధవ రెడ్డి కి నర్సంపేట ప్రజల అభిమానిని చూసి సంబరపడి మాధవరెడ్డి అంటేనే నికార్సైన అయిన నాయకుడు నిజాయితీ గల వ్యక్తి అని ప్రస్తావించిన విషయం అందరికీ తెలుసు%జ%ప్రస్తుతం క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మాధవ రెడ్డి కి ఉన్న ప్రజా బలాన్ని చూసి ఆయన వింటున్నా ప్రజల అండను గుర్తించి మాధవ్ అన్నకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ నుంత్రి పదవి ఇచ్చేట్టుగా మేమందరం నాయకత్వానికి చెప్తామని కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు ప్రస్తావించిన విషయం కూడా తెలుసు ఇలాంటి నాయకుడికి రాష్ట్ర నాయకత్వం గౌరవించుకోవడం చాలా ముఖ్యం రాజకీయ నాయకుల్లో నిజాయితీగల వ్యక్తులను గౌరవ గౌరవాలు కట్టి పెడితే ఆ నాయకులను చూసి రాబోయే యువకులు కూడా ఆదర్శంగా ఉండేలా, యువ నాయకులు నేర్చుకుంటారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే నిజాయితీ నిబద్ధత కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తారని, దేశ ప్రజలందరికీ తెలిసిన విషయం కాబట్టి ఈ సాంప్రదాయాన్ని మనం కాపాడాల్సిందిగా, నిజాయితీగల నాయకులకు అవకాశాలు ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాను.పార్టీ ఫిరాయింపుదారులకు రాజకీయ పార్టీలు కల్పిస్తే సమాజంలో రాజకీయాలంటే విలువ లేకుండా పోతుంది అన్న విషయం కూడా తెలుసు కాబట్టి నిజాయితీ గల వ్యక్తి అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రస్తుతం ఏప్రిల్ 4 జరుగుతున్న క్యాబినెట్ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని నిజాయితీగల వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తారని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాముదయచేసి పార్టీ నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు కష్టపడి అర్హత ఉన్న నాయకులను గుర్తించాలి. పార్టీ ఫిరాయింపు దారులకు డబ్బున్న వారికి చూసి గౌరవాలు ఇవ్వకూడదు.అని ఈ సాంప్రదాయాలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం నిజాయితీ గల నాయకులకు నిస్వార్థ సేవకులకు రాజకీయ నిబద్ధత కలిగిన వ్యక్తులకే గౌరవప్రదాలు అందజేయాలి రాజకీయ పార్టీలు అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. ముఖ్యంగా మాధవ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు ఇన్చార్జి మీనాక్షి నటరాజాన్ కి మరియు టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి 100% రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నృత్య ప్రదర్శన జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

**- అడ్వకేట్స్ ఆల్ ఇండియా అసోసియేషన్ ప్రెసిడెంట్, టీఎస్ బిబిజెఎస్సి ఫెడరేషన్ చిత్తారి అనంతయ్య**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్3:** అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ కళాకారులు టీమ్ లీడర్ జగ్గరాజు టీమ్ మేనేజర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎన్ గార్డెన్స్ సదాశివపేట నందు భారతరత్న, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నృత్య ప్రదర్శన సంఘం శరణం గచ్ఛామి జీవిత చరిత్ర నాటకము దళిత సంఘాల తరపున బేడ బుడగ జంగాల సంగారెడ్డి జిల్లా తరఫున ఆర్థిక సహాయం అందించి నాట్య ప్రదర్శన జరిపించడం జరిగినది.ఈ కార్యక్రమము స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పురపాలక సంఘం చైర్మన్ చింత గోపాల్, సదాశివపేట ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నాటకమును ప్రారంభించినారు.ఈ కార్యక్రమమునకు వివిధ గ్రామాల నుంచి పట్టణాల నుంచి దళితులు,బేడ బుడగ జంగాలు, దళిత నాయకులు,అంబేద్కర్ అభ్యుదయ వారసులు మొదలగువారు హాజరుకాబడినారు. నాటక రూపంలో ప్రదర్శింపబడిన అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రదర్శకులకు ఎంతో కనువిప్పు జరిగినది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితంలో ఎదుర్కొబడిన కష్టాలను బాధలను ఎంతో స్పష్టంగా ప్రదర్శింపబడినది, దానిని వెలకట్ట లేకపోయినది.ఈ కార్యక్రమమును దళిత సంఘాల తరఫున రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతయ్య,కెవిపిఎస్ మాణిక్యం,బీసీ నాయకులు బీరయ్య యాదవ్,మొదలగువారు హాజరై కార్యక్రమమును విజయవంతముగా చేసినారు.బేడ బుడ జంగాలు కార్యక్రమం అనంతరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేషధారణ ధరించి ఎంతో గొప్ప ప్రదర్శన ఇచ్చిన టీం లీడర్ టీ ప్రశాంత్ కి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది



# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- పట్టించుకోని మిషన్ భగీరథ సిబ్బంది,మున్సిపాలిటీ అధికారులు

- నీటి వృధాపై వార్డ్ సభ్యుల అగ్రహం



**తొలి అక్షరం/నర్సంపేట ఏప్రిల్ 3:** ఒకపక్క ఎండలు రోజుకింత ముదురుతూ కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దటి వెలుకుంటుంటే మరికొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంతో తాగునీరు వృధాగా పోతోంది.నీటి వృధాను అరికట్టాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.వివరాల్లోకి వెళ్తే.. నర్సంపేట 17 వార్డ్ లో మార్కెట్ సమీపంలో సైడ్ కాలువ వేస్తుండగా మిషన్ భగీరథ పైప్ కి రంధ్రం కావడం తో తాగునీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడం లేదు.అధికారుల తీరుపై వార్డ్ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి నీటి వృధాను అరికట్టాలని మిషన్ భగీరథ అధికారులను,మున్సిపల్ అధికారులను కోరారు.

# స్వచ్ఛంద సంస్థల పనితీరు ప్రశంసనీయం




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ పరిధిలోని స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ, విద్యారంగాలలో తమ వంతు చేయూతను అందించడం ప్రశంసనీయమని నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట హై స్కూలులో మైరాడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,మార్కర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిర సమగ్ర వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని నిరుపేద విద్యార్థులకు తమ వంతుగా సహాయం అందించడానికి " మైరాడ " స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్ దాసు, ఫీల్డ్ అసిస్టెంట్లు కరుణాకర్, అంజలి ,మౌనిక ఉపాధ్యాయులు గీత యాకయ్య భూలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్3:** టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ జన్మదినోత్సవ సందర్భంగా నేడు ఉదయం 12 గంటలకు బంజారాహిల్స్‌లోని బంజారా భవన్ లో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు టిపిసిసి కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సంద్భంగా అద్దంకి దయాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపే వారు ఉదయం 12గంటలకు బంజారాహిల్స్ లోని బంజారా భవన్ కు చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయొచ్చని పేర్కొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల:** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని ఉదండాపురం గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.





# దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ





**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్ 03:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నైజాం తూటాలకు నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ కే.చంద్ర రాజేశ్వర్ రావు, ఎంపీడీవో వివేక్ రామ్, ఎస్సై పిల్లల రాజు హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసే దిశగా సాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని, దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం దొరలకు వ్యతిరేకంగా, రజాకారులతో విరోచితంగా పోరాడి, భూమికోసం భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం తుపాకీ తూటాలకు నేలకొరిగిన ధృవతార దొడ్డి కొమరయ్య యాదవ్ అని అన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు ఊడుగుల ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని వారసత్వం పునికి పుచ్చుకొని,దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యాదవులంతా ఐక్య ఉద్యమాలు చేయాలని, యాదవుల తరతరాల చరిత్రను యాదవ సమాజం గుర్తుచేసుకొని రాబోయే రోజుల్లో యాదవులు సామాజిక, రాజకీయ స్థితిగతులను ఎదుర్కొంటూ ఒక బలమైన సామాజిక,రాజకీయ శక్తిగా ఎదగాలని, యాదవులను ఏకతాటి మీదికి తెచ్చి సామాజిక,రాజకీయం వైపు అడుగులేసే విధంగా కార్యచరణతో రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేయడానికి నా వంతు నేను ప్రయత్నం చేస్తానని, అందుకు రాష్ట్రంలో ఉన్న యాదవులందరూ సహకరిస్తు,మన జాతి సామాజిక, రాజకీయ అభివృద్ధికోసం మీ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆవుల సురేష్ యాదవ్, గౌరవాధ్యక్షులు ఊడుగుల లింగయ్య యాదవ్, గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, మంగి రామ్మూర్తి యాదవ్, కొండ వెంకన్న యాదవ్, జటంగి బుచ్చయ్య యాదవ్, మంగి సంపత్ యాదవ్, వల్లపు కృష్ణ యాదవ్ తో పాటు మండలంలోని యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం..

- సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై చిర్ర రమేష్ బాబు
- అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి: షిటీం ఎస్ఐ, సునంద..

**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్ 3:** విద్యార్థి దశలో విద్యార్థులకు చదువు ఎంతో ముఖ్యమని స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు సూచించారు. గురువారంనెల్లికుదురు పిఎస్ పరిధిలోని చిన్న ముప్పారం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, షీ టీం విధులు ,సైబర్ నేరాలు, గంజాయి తో పాటు ఇతర మత్తు పదార్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై సంయుక్తంగా జిల్లా ఎస్పీ సుదీర్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశానుసారం నెల్లికుదురు ఎస్ఐ రమేష్ షీ టీం ఎస్సై సునంద ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి రక్షణ, సెల్ఫ్ కాన్ఫిడెన్స్,సెల్ఫ్ డిఫెన్స్ మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, సోషల్ మీడియా వల్ల జరిగే నష్టాలు, లాభాలు గతంలో జరిగిన నేరాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహన కల్గివుండాలన్నారు అలాగే పోక్సో కేసులలో 18 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవలు, మహిళల గృహహింస, వరకట్నం శారీరకంగా, మానసికంగా హింసించే తదితర అంశాలు, మహబూబాబాద్ సన్నిహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు.విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం సోషల్ మీడియాతో పాటు సినిమాలకు అలవాటు పడి విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దు అని తెలిపారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలిసి తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసిన యెడల ఎలాంటి వివరాలు తెలపవద్దని స్పష్టం చేశారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా తిరగడం కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా మహిళలను వేధించడం, అవహేళనగా మాట్లాడటం, ఉద్దేశపూర్వకంగా వెంబడించడం లాంటివి చేస్తే వెంటనే మహబూబాబాద్ షీ టీం వాట్సాప్ నెంబర్8712656935,7901142009 నెంబర్లకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఈ విధంగా అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని ,సైబర్ నేరస్తులు పంపే ఎలాంటి లింకులు ఓపెన్ చేయకూడదని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ సెంటర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చిన్న ముప్పారం జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయు డు రవీందర్ అధ్యాపక బృందం, చిన్న ముప్పారం ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ స్టేషన్ ఏఎస్ఐ యాకా స్వామి సిబ్బంది,లి షీ టీంసిబ్బంది రమేష్, పార్వతిలు పాల్గొన్నారు



# జాతీయస్థాయి ఖోఖో పోటీలలో తండ్రి కొడుకులు

- న్యాయ నిర్ణేతగా కోట రాంబాబు,ప్లేయర్‌గా కోట సృజన్



**తొలి అక్షరం/నర్సంపేట ఏప్రిల్ 3:** ఒరిస్సారాష్ట్రంలోని పూరీలో జరుగుతున్న 57వ జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు న్యాయ నిర్ణేతగా తండ్రి కోట రాంబాబు,వారి కుమారుడు, కోట సృజన్ ప్రస్తుతం హైదరాబాదులోని శ్రీ చైతన్య జూనియర్,కాలేజీలోఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుచు క్రీడాకారునిగ తెలంగాణ ఖో ఖో జట్టులో ఆడుతున్నారు.ఈ యొక్క పోటీలు యావత్ భారతదేశం నుండి అన్ని రాష్ట్రాల టీంలు కేంద్ర పాలిత ప్రాంతాలు ఆడుచున్నాయి మార్చ్ 31 నుండి ఈనెల ఏప్రిల్ 4వ తారీఖు వరకు పూరి జగన్నాథ స్టేడియంలో జరుగుతున్నాయ్.ఈ పోటీలకు వరంగల్ జిల్లా నర్సంపేటలోని బాలుర పాఠశాల లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కోట రాంబాబు న్యాయ నిర్ణేతగ విధులు నిర్వహిస్తు న్నాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నాకు నా కుమారునికి ఈ అవకాశం కల్పించిన ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అలాగే తెలంగాణ ఖో ఖో సంఘం,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శు లు జంగా రాఘవరెడ్డికి,నాతి కృష్ణమూర్తికి అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి,తోట శ్యాం ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**తొలి అక్షరం/బెల్లంపల్లి: ఏప్రిల్ 03:** పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సన్న బియ్యం పంపిణీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువెళ్తున్నాం అని అన్నారు.పేదల కడుపు నింపడం కొరకే ప్రజా ప్రభుత్వం ఆరు కిలోల సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవాలని బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తీసుకొని పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామని,సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలోకి తీసుకువెళ్తానని అన్నారు. బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తాసిల్దార్ జోత్స్న, సివిల్ సప్లై అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, జక్కుల శ్వేత శ్రీధర్, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ నాయకుడు కారుకూరి రామచందర్, మునిమంద రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మహిళా సంఘ సభ్యులు, యూత్ సభ్యులు, ప్రజలు , రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో విద్యార్థులపై లాఠీచార్జి సిగ్గుచేటు

- హెచ్‌సీయూ భూమిపై ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే పోరాటం ముదురుతుందని హెచ్చరిక
- ప్రజా భూమి కాపాడే వరకు పోరాటం ఆగదంటూ
- ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం
- పోలీసుల అదుపులో విద్యార్థి నాయకులుసెక్రటేరియట్ వద్ద ఉద్రిక్తత

**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్03:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేయకూడదని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన "చలో సెక్రటేరియట్" కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరుతూ విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించగా, పోలీసులతో ఘర్షణ చోటుచేసుకుంది.విద్యార్థులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ, భూమిని యూనివర్సిటీకి రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనను అణచివేయడానికి ప్రయత్నించగా, విద్యార్థి సంఘాల నాయకులు వారిని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ సహా పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి, బేగం బజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ తీరును ఖండిస్తూ, ప్రజల ఆస్తిని వేలం వేయడం అన్యాయమని ఆరోపించారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూకు రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేని యెడల ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం అని హెచ్చరించారు.పోలీసుల లాఠీచార్జిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. "మహిళలను కూడా చూడకుండా లాఠీచార్జి చేయడం సిగ్గుచేటు," అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనలో కొంతమంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారని సమాచారం. ప్రజాస్వామ్యంలో విద్యార్థులపై దౌర్జన్యం జరగడం గర్హనీయమని వారు అన్నారు.ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్, చింత వెంకటేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య, నల్గొండ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.





# జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి..

**● జర్నలిస్టుల జీవితాలుఅత్యంత దుర్భరం.. ● ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల మొండి వైఖరి విడనాడాలి.. ● తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి.. ● ఈనెల 13న జరుగు జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ... ● ప్రింటు, ఎలక్ట్రాని క్,డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..**






**తొలి అక్షరం/నెల్లికుదురు, ఏప్రిల్ 3:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొని రిలే నిరాహార దీక్షలు చేసి వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి రిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీల స్థూపం వద్ద ఈనెల 13న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం పోస్టర్ను డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సమ్మేళన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మోహన్ బైరాగి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన జర్నలిస్టు జీవితాలు మారలేదని, జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే వారి జీవితాలు అత్యంత దుర్భారంగానేడు సమాజంలో అనుభవిస్తున్నరాని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో పరిష్కరించే ఉండదు ప్రభుత్వాలు తమ పబ్బం గడుపుకుంటున్నాయని,హామీల వరకే జర్నలిస్టుల సమస్యలు నీటి మూటలుగా మారాయి అన్నారు అమరవీరుల స్తూపం వద్ద ఏప్రిల్ 13వ తేదీ న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్రప్రసాద్ మానుకోట ఉద్యమకారులు జెఎసి నాయకులు హెచ్ లింగ్యా నాయక్,కిషన్ నాయక్,బెజ్జం ప్రేమ్ కుమార్,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు వేముల యాదగిరి,బాబన్న పలువురు మాట్లాడు తూ,తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు ఆగమ్యగోచరంగా మారిందని,వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలకు తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వెల్లడించారు.తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమం కు ఫోటో, వీడియో,ప్రింట్,ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు శంకర్, డి ఏం జే యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లింగయ్య తెలంగాణ స్టేట్ జనరల్ యూనియన్ అధ్యక్షులు చిత్రగోని ఉదయ దీర్ మానుకోట జర్నలిస్టు నాయకులు పోరండ్ల లక్ష్మయ్య, మహేష్ గొల్లపెల్లి సురేష్,రామకృష్ణ, పూర్ణచందర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

**● హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం జీవవైవిధ్యాన్ని కాపాడాలి**

**● పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు విమలక్క**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్3:** ప్రపంచ పర్యావరణ సంస్థ అరుణోదయ సాంస్కృతిక సమైక్య పీడీఎస్ విజృంభణ సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని హైదర్గూడా లో ఉన్న ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు ప్రముఖ ప్రజా గాయని పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద జరిపిన దమనకాండము ప్రతి ఒక్కరు ఖండించాలనీ పిలుపునిచ్చారు.ముఖ్యంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే పునః సమీక్షించుకొని అనేక రకాల జీవవైవిధ్యాలకు జీవులకు ఆవాసంగా ఉన్న 400 ఎకరాల భూమిని వారసత్వ సంపదను ప్రభుత్వం కాపాడాలనీ కోరారు.రాజకీయాలకు పోకుండా పంతాలకు పోకుండా విద్యార్థుల మీద జరిగిన గమన కాండను ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ పోరాటం నేడు అంతర్జాతీయ స్థాయిలో అనేక సమస్యలు అనేక మంది ఈరోజు విద్యార్థి లోకానికి మూగజీవులకు బాసటగా నిలుస్తా ఉన్నాయి అరుణోదయ సాంస్కృతిక సమైక్య సహజ వనరుల సంరక్షణ కోసం జీవజాతి సంరక్షణ కోసం ఎన్నో పాటలు ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగింది.విద్యార్థులు చేస్తున్న పోరాటం కూడా న్యాయబద్ధమైనది విద్యార్థి పోరాటానికి అందరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ డాక్టర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ధమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలి. ప్రభుత్వం పంతాలకు పోకుండా విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని మానవీయ కోణంలో పర్యావరణ పరిరక్షణ కోణంలో అర్థం చేసుకొని అనేక రకాల జంతువులు అర్ధనాదాలతో అర్ధరాత్రి రోడ్ల మీదికి వచ్చి ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో జాతీయ పక్షి రాష్ట్ర జంతువు ఎంతో దయనీయమైన స్థితిలో అర్ధనాదాలు చేస్తా ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజు ప్రకృతికి పర్యావరణం నాకు అనుకూలంగా ఉందని మాట్లాడే వ్యక్తి ఈరోజు పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ జీవజాతిని జీవవైవిధ్యాన్ని హత్య చేసిన వ్యక్తిగా నిలవడం అనేది అత్యంత బాధాకరం వెంటనే విశ్వవిద్యాలయంలో సాధారణ పరిస్థితి నెలకొల్పి అరెస్టు చేసిన విద్యార్థుల భేషరత్తుగా విడుదల చేసి విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకొని అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేసి యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ నియమించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉన్నది కేవలం మాటలకే కాకుండా చేతులు కూడా పర్యావరణాన్ని కాపాడే ప్రభుత్వంగా పర్యావరణాన్ని ప్రేమించే ప్రభుత్వంగా ఉండవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది.ఈ పోరాటంలో మీడియా కూడా కీలకమైన పాత్ర పోషించాలి.ఈ పోరాటం అంతిమ విజయం సాధించిందాకా అందరం ఉమ్మడి వేదిక మీదకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ..నేడు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందిస్తున్న అటవీ సంపద జంతు సంపద వారసత్వ సంపద పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది కేవలం ప్రభుత్వం ప్రకటనలు మాత్రమే చేస్తూ తప్ప చేతలలో ఎక్కడ కూడా పర్యావరణ కాపాడట్లేదు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఓ యుద్ధ భూమిగా మార్చింది ప్రభుత్వం రాత్రికి రాత్రి జెసిబిలను ఏర్పాటుచేసి విద్యార్థులను లాటి దెబ్బలతో కొట్టి మానవత్వం లేకుండా క్రూరంగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పర్యావరణ ఉద్యమం అభినందనలు తెలిపారు భవిష్యత్తులో విద్యార్థులు చేస్తున్న అన్ని పోరాటాలకు ప్రతి ఒక్కరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దయానంద రావు మాట్లాడుతూ ఉన్నది ప్రకృతి సంపదన కాపాడ్డానికి భవిష్యత్తు తరాలకి మన ఇవ్వగలిగిన ఒకే ఒక్క ఆస్తి పర్యావరణ పరిరక్షణ ఇప్పటికే హైదరాబాద్ మహానగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయింది ఒకప్పుడు హైదరాబాద్ అంటే సరస్సుల నగరం ఉద్యానవనాల నగరంగా పేరు ఉండేది నేడు హైదరాబాద్ అంటే కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది దేశంలోనే అత్యధిక కాలుష్యభరితమైన నగరాలలో రోజురోజుకు హైదరాబాద్ మొదటి స్థానానికి చేరబోతుంది ఇటువంటి పరిస్థితులలో దాదాపుగా 40 50 సంవత్సరాల వయసున్న మొక్కలని జెసిబి లతో కొట్టేయడం నాశనం చేయడం అంటే పర్యావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హత్య లాగా భావించాలి ఇందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విద్యార్థుల ఒక పోరాటం కేవలం వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ స్వలాభం కోసం కాదు ఆ పోరాటంలో న్యాయం ఉంది ధర్మం ఉంది సత్యం ఉంది భవిష్యత్తు తరాలకి కావలసిన ఆక్సిజన్ కోసం చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు ముందుండి నడిపించాలి ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విజృంభన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అల్లూరి విజయ్ మాట్లాడుతూ విద్యార్థిలోకం ఏ స్వార్థం లేకుండా చేస్తున్న పోరాటం మీద ప్రభుత్వం అత్యంత దారుణంగా లాఠీలు ఝులిపిస్తూ ఆడపిల్లలను కూడా చూడకుండా మానవత్వాన్ని మరచి పోలీసుల బలగాన్ని ప్రయోగించి అర్ధరాత్రి అని చూడకుండా విశ్వవిద్యాలయాన్ని మారణకాండగా మరిచారు విద్యార్థుల లోకానికి విప్లవ జేజేలు తెలుపుతూ ప్రభుత్వం మెడలు వంచుదాం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పోరాటం జాతి అంతర్జాతీయ స్థాయి విద్యార్థులు పోరాటంగా తీర్చిదిద్దుదాం విద్యార్థులు తలుచుకుంటేనే తెలంగాణ వచ్చింది. విద్యార్థుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్ర ఈరోజు నిర్మాణం జరుగుతుంది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు పోకుండా వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గుండెపూడిలో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**● ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌కి వినతిపత్రం**

**● సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్**




**తొలి అక్షరం/మరిపెడ:** మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని గుండెపుడి గ్రామంలో స్థానిక మండపం సెంటర్లో గ్రామ సమస్యల మీద స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్ర నాయక్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది తదన అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొని మధు సమస్యలు ఒక్కొక్కటిగా వివరించారు గ్రామంలో మంచినీటి ఎద్దటి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం మినరల్ వాటర్ ప్లాంట్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,,3,4 వా వార్డులలో వాటర్ సమస్య తీవ్రంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు,అదేవిధంగా పశువైద్య శాలను నిర్మించాలని డిమాండ్ చేశారు,మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నిధుల కింద వచ్చినటువంటి గుండెపుడి నుండి సుబ్లేడ్ వెళ్లే రోడ్డును పూర్తి చేయాలని తెలియజేశారు, మిషన్ భగీరథ పైప్ లైన్ ను సపరేట్ వేయాలని, పైపు లైనులు సపరేట్ లేకపోవడం వల్ల ఎస్సీ కాలనీ,ఎస్టీ కాలనీలకు తీవ్రమైన మంచినీటియోద్దడీ సమస్య ఏర్పడిందని వివరించారు, గ్రామంలో ఉపాధి పనులు పెండింగ్ బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కొత్త జాబ్స్ ఇవ్వాలని, రోజుకు 350 రూపాయలు వేతనంగా ఇవ్వాలని వివరించారు మరిపెడ నుండి బూరాహన్ పూరం వెళ్లే మెయిన్ రోడ్డు ను, డబల్ రోడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఇట్టి సమస్యలు పరిష్కరించలేని ఎడల దశల వారీగా ఉద్యమం చేస్తారని వారు వివరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామ్రేడ్ అల్లు శ్రీనివాస్ రెడ్డి, బయ్య సురేష్ ఇమాంసబ్, వడ్లకొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు






## బిత్తిరి సత్తిచే శ్రావణ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ ఓపెనింగ్ గ్రాండ్ సక్సెస్

**- శ్రవణ్‌ను అభినందించిన సినీ నటుడు బిత్తిరి సత్తి, భాజపా రాష్ట్ర నాయములు అందే బాబయ్య ముదిరాజ్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్03:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో వైట్ హౌస్ పైన శ్రావణ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని సినీ నటుడు బిత్తిరి సత్తి, భాజపా రాష్ట్ర నాయములు అందే బాబయ్య ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇక్కడ ప్రారంభించిన కార్యాలయంలో షాద్ నగర్ నియోజకవర్గం తో పాటు చేవెళ్ల, పరిగి, వికారాబాద్ ప్రాంతాల్లోని భూముల అమ్మకం, కొనుగోలకు సహకారం అందిస్తున్నట్లు నిర్వాహకుడు శ్రవణ్ ముదిరాజ్ తెలిపారు. అదేవిధంగా శ్రవణ్ అగ్రికల్చర్ ల్యాండ్స్ ఇంస్టాగ్రామ్ ఐడి ద్వారా మరింత సమాచారం పొందవచ్చని తెలిపారు. ఇతర దేశాల వారికి సైతం తమ సిబ్బంది ద్వారా పూర్తి వివరాలు తెలియజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, శివశంకర్, ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షుడు రామ్ చరణ్, జీ. శ్రీనివాస్, రాజు, వివిధ ప్రాంతాల రియలేస్టేట్ వ్యాపారులు, కొనుగోలు దారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వామపక్ష విద్యార్థి సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో సెక్రటేరియట్‌లో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయలేరు

**● ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ● హెచ్ సీయూ యూనివర్సిటీ 400 ఎకరాల భూమినీ యూనివర్సిటీకి కేటాయించాలి ● ఉస్మానియా యూనివర్సిటీలో ఇచ్చిన అప్రజాస్వామిక సర్కిలర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి ● చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా (ఎస్ ఎఫ్ ఐ)నాయకుల అరెస్ట్లు**

**● అక్రమ అరెస్ట్లతో ఉద్యమన్ని ఆపలేరు**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్03:** 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి రాష్ట్ర ఖజానా నింపుకోవ డానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యాహరిస్తుంది.దీన్ని అడ్డుకున్న నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తీవ్రంగా కండిస్తున్నాము. 400 ఏకరాలాల్లో మూగజీవాలు జాతీయ జంతువు రాష్ట్ర పక్షి జింకలు నెమల్లు ఇతర జీవాలు బుల్డోజర్ల సప్పుడుకు పరుగేడుతూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమీట్టాడుతున్నవి హెచ్ సీయూ లొవున్నా 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించాలి.

## ఘనంగా జిల్లా మత్స్యశాఖ గోపాల్ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు గోపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసి గోపాల్,కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు.గోపాల్ కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ.ఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,చల్లా అగస్త్య రెడ్డి,హరినాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నీలప్ప,రవి ప్రకాష్ గౌడ్,శీను, తదితరులు, పాల్గొనడం జరిగింది.





# రాహుకేతు పూజలో పాల్గొన్న పూజా హెగ్డే

శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో





కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్ రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరా లోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్.కానుంది

# సిద్ధార్థ్....భాస్కర్ మధ్య గ్యాప్

**● అదంతా సినిమాలో మామూలే అని వివరణ**

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన పక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్ధూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.



# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్




**- పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల**

రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు.మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు- సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.

# గృహ హింస కేసు.. బాంబే హైకోర్టును ఆశ్రయించిన హన్సికా మోత్వానీ

టాలీవుడ్ నటి హన్సికా మోత్వానీ బాంబే హైకోర్ట్‌ను ఆశ్రయించింది. తనపై నమోదైన గృహ హింస (కేసును కొట్టివేయాలని కోరుతూ బాంబే హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖాలు చేసింది. గతేడాది ప్రశాంత్ మోత్వానీ (హన్సికా మోత్వానీ సోదరుడు) భార్య ముస్కాన్ నాన్సీ హన్సిక కుటుంబంపై గృహ హింస కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. 2024న డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది.ఇందులో హన్సికా, ఆమె తల్లి మోనా మోత్వానీ తన భర్తతో వివాహం, రిలేషన్‌షిప్ విషయంలో జోక్యం చేసుకొని మనస్పర్థలు వచ్చేలా చేశారని ముస్కాన్ ఆరోపించింది. తన భర్త గృహ హింసకు కూడా పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను బెల్ ఫాల్సీ అనే నాడీ సంబంధిత రుగ్మత (పక్షవాతం) బారిన పడ్డానని చెప్పింది ముస్కాన్ . హన్సిక, అత్త ఆస్తి లావాదేవీలకు సంబంధించి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సరంగ్ కోట్వాల్, జస్టిస్ మోడక్‌లతో కూడిన ధర్మాసనం ముస్కాన్ నాన్సీకి నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను జూలై 3కి వాయిదా వేసింది.ముస్కాన్ నాన్సీ జేమ్స్ టీవీ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. "మాతా కీ చౌకీ" సీరియల్‌లో నటించి స్టార్ అయిన ఈ భామ 2021లో ప్రశాంత్ మోత్వానీని వివాహం చేసుకుంది. అయితే ఈ జంట 2022లోనే విడిపోవాలని నిర్ణయించుకుంది. కానీ సడన్‌గా నాన్సీ 2024 డిసెంబర్‌లో మోత్వానీ కుటుంబంపై గృహ హింస కేసు పెట్టడంతో ఈ విషయం సంచలనంగా మారింది. గృహ హింస కేసులో హన్సికా, ఆమె తల్లి జ్యోతి మోత్వానీ కేసు నమోదు అవ్వగా.. గత ఫిబ్రవరి ముంబై సెషన్స్ కోర్టు నుండి ముందస్తు బెయిల్ పొందారు.

# స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గోన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు-ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి



నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ- ఇచ్చారు వర్మ.